# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 345 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.16.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ చార్జిషీట్



డిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ఏప్రిల్ 15

నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈడీ చార్జిషీట్.


## నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి, సర్కార్ గుడ్ న్యూస్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15

తెలంగాణలో కొలువుల జాతర మొదలు కానుంది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ పూర్తికావడంతో సర్కారు ఇక ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టనుంది. ఏప్రిల్‌లోనే ఉద్యోగ ప్రకటనల జారీ ప్రక్రియ షురూ చేయాలని రేవంత్ రెడ్డి, సర్కారు భావిస్తోంది. విభాగాల వారీగా ఉద్యో గాల ఖాళీలను గుర్తించను న్నారు. తెలంగాణలో సుమారు 20,000 పోస్టులకు నియామక ప్రకటనలు వచ్చే ఛాన్స్ ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ప్రతి ఏడాది క్యాలెండర్ ప్రకటించాలని సర్కారు నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే 2024-25 ఏడాదికి ఉద్యోగ క్యాలెండర్ జారీ చేయగా, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడంతో ఈ ప్రక్రియ ముగిసే వరకు కొత్త నోటిఫికేషన్లు ఇవ్వబోమని చెప్పింది. ఈ కారణంగానే గత ఏడాది సెప్టెంబరు నుంచి నియామక ప్రకటనలు రాలేదు. ఇక ఈ నెల 14 నుంచి వర్గీకరణ అమల్లోకి రావడంతో ఇప్పుడు సర్కారు మళ్లీ ఉద్యోగాల ఖాళీల గుర్తింపు ప్రక్రియను షురూ చేయనుంది. ఆర్టీసీ, వైద్య విభాగాల్లో 10 వేల వరకు పోస్టులు ఉండే ఛాన్స్ ఉంది. మరోసారి గ్రూప్-1 ప్రకటన జారీ కోసం పోస్టులను అధికారులు గుర్తిస్తున్నారు. గ్రూప్ 4 ఉద్యోగాలు, పోలీసు విభాగంలోనూ భారీగా ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది.గ్రూప్? 1,2,3,4 పోస్టులతో పాటు పోలీసు, గురుకుల రిక్రూట్మెంట్? బోర్డుల నుంచి కూడా నోటిఫికేషన్లు రానున్నాయి.ఏ సమయంలో ఏయే పరీక్షలు నిర్వహించాలన్న దానిపై సర్కారు త్వరలోనే క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్‌లోనే ?మహిళా శిశు సంక్షేమ శాఖలో14,236 అంగన్ వాడీ, ఆరోగ్య శాఖలో 4,000కు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వాలని సర్కారు ప్రణాళిక వేసుకుంటోంది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన ఖరారు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఎప్రిల్ 15

మే 2న అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోదీ పర్యటన ఉంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడేళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ , హైకోర్టు, రహదారులు పూర్తిచేయాలన్న సీఎం ఇన్?ఛార్జి మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలన్న సీఎం రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలన్న సీఎం రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలన్న సీఎం సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం

## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం

హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 15




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హొటల్?లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్‌లో స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా నోవాటెల్ హొటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హొటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హొటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హొటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు కేబినెట్ సమావేశం!

అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్15



అమరావతి సచివాలయం లో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది, సిఆర్డిఏ,46వ అథారిటీ సమావేశంలో తీసుకోనున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. ఈరోజు ఉదయం 11 గంటలకు అమరావతి రాజధాని నిర్మాణంలో ఫేజ్- 2 భూ సేకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే, అమరావతి పునః ప్రారంభ పనులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరు కానున్నారు ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై కేబినెట్ లో చర్చించనున్నా రు. దీంతో పాటు సీఆర్డీఏ 46వ ఆథారిటీ సమావేశం లో అమోదించిన పనులకు ఆమోదం తెలపనున్నారు. ఇక, ఉండవల్లి, పెనుమాక లోని జరీబు భూముల రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేందుకు కేబినెట్ అథా రిటీ ఆమోదం తెలపనున్నా రు.ఇక, అమరావతి రాజధాని నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు సీఆర్డీఏకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. అమరావతిలో నిర్మించే హైకోర్టు, అసెంబ్లీ భవనాల టెండర్లు దక్కించుకున్న సందస్థలకు ఎల్ఓఏ ఇచ్చేందుకు ఆమోదం లభించనుంది. సీఆర్డీఏ నుంచి ఏడీసీకి 473 కోట్ల రూపాయలు ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఎస్ ఐ పి బిసమావేశంలో అమోదించిన వాటికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కొత్తగా రూ.30,667 కోట్లు పెట్టు బడులు, 32,133 ఉద్యో గాలు వచ్చే ప్రతిపాదనలకు ఇప్పటికే అమోదం తెలపిన ఎస్ ఐ పి.బి ఇక, ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూ కేటాయింపులు జరిగేలా మంత్రి మండలి ఆమోదం తెలపనుంది.

## ఇవ్వాళ రాత్రి జపాన్ పర్యటనకు వెళ్లనున్న సీఎం రేవంత్ రెడ్డి?

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15



తెలంగాణ రాష్ట్రానికి పెట్టబడును ఆకర్షించే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు ఈరోజు రాత్రి వెళ్తన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఈ నెల 16 నుంచి 22 వరకు అక్కడే పర్యటిస్తారు. ఈ రోజు సీఎల్పీ సమావేశం అనంతరం అన్ని పనులు ముగించుకొని సీఎం జపాన్ వెళ్లనున్నారు. ఈ పర్యటన లో సీఎం తో పాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర అధికారులు వెళ్లనున్నారు. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం జపాన్ పర్యటన కొనసాగనుంది. అలాగే ఒసాకాలో జరిగే ఇండస్ట్రియల్ ఎక్స్‌పో లో సీఎం రేవంత్ పాల్గొనను న్నారు. అనంతరం టోక్యోలో పెట్టుబడులపై పలు పారిశ్రామికవేత్తలతో సమావేశం జరగనుంది. జపాన్ లోని కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధిపై జపాన్ వెళ్లిన సీఎం బృందం అధ్యయనం చేయనుంది. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ కోసం జపాన్ సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు, అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి అక్కడి వ్యాపారవేత్తలను, వివిధ సంస్థలను ఆహ్వానించను న్నట్లు తెలుస్తుంది.

## సీఎం రేవంత్ అధ్యక్షతన ముగిసిన సీఎల్పీ సమావేశం

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15



జపాన్ పర్యటనకు బయల్దేరిన సీఎం రేవంత్ ప్రజాప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రజల్లోకితీసుకెళ్లాలి రేపటి నుంచి జూన్ 2 వరకు.. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో పర్యటించేలా కార్యాచరణ గతంలో రూ.2కే కిలో బియ్యం..ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుంటాయి భూ భారతి పోర్టల్‌ను రైతులకు చేరువచేయాలి దేశంలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆదర్శం-సీఎం రేవత్ కులగణన ద్వారా వందేళ్ల సమస్యను పరిష్కరించాం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా బిల్లు తెచ్చాం ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపాం-రేవంత్ తెలంగాణ పథకాలతో మోదీ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారుల వర్గీకరణ మోదీకి గుదిబండగా మారింది-సీఎం రేవంత్ దేశంలో తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోంది-రేవంత్ కంచ గచ్చిబౌలి భూములపై ఏఐతో అబద్ధపు ప్రచారం చేశారు ప్రభుత్వంపై బిజెపి బి ఆర్ ఎస్ విషప్రచారంచేస్తున్నాయి-

## వక్ఫ్ భూములను దోచుకునే కుట్ర

నివాస్ న్యూస్ ప్రతినిధి



కోడుమూరు రూరల్ : వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలో ముస్లిములు నిరసన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ షాదిఖానా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్, గ్రామీణ ప్రాంతాల ముస్లిము సోదరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుభాన్, ముస్లిము మైనారిటీ నాయకులు ఇంతియాజ్‌బాష, ముఫ్తి మన్సూర్ సాబ్, హఫీస్, అజీమ్ మాట్లాడారు. ఎన్నికల ముందు 'సబ్‌కా వికాస్ సబ్‌కా సాత్' అని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిము మైనారిటీలపై దాడులు చేస్తోందని విమర్శించారు. ఇందుకు ఎన్ఆర్‌సి, యుసిసి, ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు వంటివి ఉదాహరణ అని చెప్పారు. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న వక్ఫ్ బోర్డును రద్దు చేసి ముస్లిముల మనోభావాలను దెబ్బతీసిందని, వక్ఫ్ ఆస్తులు ప్రభుత్వానికో లేదా ఏ సంస్థకో చెందినవి కావని, ముస్లిముల అభివృద్ధి కోసం పూర్వీకులు దానధర్మాలు చేసి ఇచ్చిన ఆస్తులని స్పష్టం చేశారు. ఈ ఆస్తులపై బిజెపి ప్రభుత్వం కన్నేసిందని, సవరణ పేరుతో వాటిని దోచుకోవాలని కుట్ర పన్నుతోందని తెలిపారు.

# ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందచేత.



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి**

గీసుకొండ.మండలములోని మచ్చాపూర్ గ్రామానికీ చెందిన నిరుపేద విద్యార్థిని నమిండ్ల సుష్మా స్వరాజ్ నీట్ పరీక్షలో స్టేట్ ర్యాంక్ 7067 సాధించి నారాయణ పేట ప్రభుత్వ మెడికల్ కళాశాల లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం జాయిన్ అయింది.కాగ తండ్రి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.పెదరిక0లో ఉన్న సుష్మా స్వరాజ్ కుటుంబ పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త,జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాల కిశోర్ రెడ్డి పంపిన 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళ వారం జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,అల్లం మర్రెడ్డి లు అందచేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సుష్మా స్వరాజ్ చదివే 4 స0వత్సరాల తో పాటు ట్రైనింగ్ కాలం లో పూర్తి ఖర్చులకు డబ్బులు అందిస్తామని కిశోర్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ లు డోలీ చిన్ని,గోనె మల్లారెడ్డి,దౌడు బాబు మంద రమేష్, మర్రి రాజలింగం, బత్తిని భాస్కర్, బోడకుంట్ల మహేందర్, కునూరు వీరభద్ర0 బిల్ల అనిల్, నమిండ్ల రవి,గతికే బాస్వరాజ్యం, దూలం శ్రీకాంత్, బిల్లా యుగె0దర్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం రాంకుమార్ కు దళితరత్న అవార్డ్!



**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి**

దళితుల ఐక్యత కోసం కృషి చేస్తూ, దళిత సమస్యలపట్ల చురుకుగా పనిచేసే వివిధ సంఘాల వ్యక్తులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చెసిన కమిటీ ద్వార దళితరత్న అవార్డు లను కేటాయిస్తుంది ఈ సంవత్సరం అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాల కమిటీ ప్రకటించిన పేర్లలో సామాజిక ఉద్యమకారుడు వరంగల్ జిల్లా మాలమహానాడు అద్యక్షులు బొల్లం రాంకుమార్ పేరును ప్రకటించడం జరిగింది. ఈ సందర్బంగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మెన్ లు చెరుకు రాంచందర్, ఇటుక రాజు, మాలమహానాడు రాష్టర అద్యక్షులు పిల్లి సుధాకర్ తదితరుల చేతులమీదుగా దళితరత్న అవార్డు ను అందుకోవడం జరిగింది. అనేక ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేస్తూ ముందుకెళ్తున్న సందర్భంగా ఈ అవార్డును అందజేయడం జరిగింది.

# జక్లేర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గవినోల్ల రాధా లక్ష్మిరెడ్డి.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.జెక్లెర్ గ్రామంలో ఐకేపీ.డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభంచేసిన మార్కెట్ కమిటి ఛైర్మెన్.గావినోళ్ల రాధా లక్ష్మారెడ్డి ఈ సందర్బంగా రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం క్వింటాలుకు 2300 చెల్లిస్తున్నట్లు తెలిపారు కొనుగోలు చేసే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చుసుకోవాల్సిందిగా ఐకేపీ మహిళా సమైఖ్య సభ్యులకు సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రంజిత్ రెడ్డి ఎం శ్రీనివాసులు అగ్రికల్చర్ ఏ ఓ మిథున్ చక్రవర్తి మరియు జేక్లెర్ గ్రామస్థులు పాల్గొన్నారు

# ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్ గా సౌరవ్ గంగూలీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

ఐసీసీ మెన్స్ క్రికెట్ కమిటీ ఛైర్మన్ గా టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మళ్లీ నియమితుడు అయ్యాడు. ఈ విషయాన్ని ఐసీసీ గ్లోబల్ గవర్నింగ్ బాడీ అధికారికంగా ప్రకటించింది. గంగూలీ దీర్ఘకాల సహచరుడు వీవీఎస్ లక్ష్మణ్ కూడా ప్యానెల్ సభ్యులలో ఒకరిగా మళ్లీ ఎంపికయ్యారు. 2000 నుండి 2005 వరకు భారత జట్టుకు నాయకత్వం వహించిన గంగూలీ 2021 నుంచి ఐసీసీ పురుషుల క్రికెట్ కమిటీ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు.

# నేడు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ కీలక భేటీ



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

ఉదయం 11గంటలకు శంషాబాద్ హెూటల్ నోవటేల్ లో మీటింగ్ భేటీకి హాజరు కానున్న విప్ లు,మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీలు, భూభారతి,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,ఎస్సి వర్గీకరణ తో పాటు పలు ప్రభుత్వ,పార్టీ శాలపై చర్చ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం పై దిశా నిర్దేశం చేయనున్న సీఎం రేవంత్ రాహుల్ గాంధీ బహిరంగ సభ సమావేశాలపై మీటింగ్ లో నిర్ణయం తీసుకునే అవకాశం మంత్రి వర్గ విస్తరణ విషయం లో జానారెడ్డి పై రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు వివేక్ విషయంలో ప్రేమ్ సాగర్ రావు వ్యాఖ్యలపై... అలాగే మంత్రి పదవి రాకుంటే రాజీనామా చేస్తానన్న మల్ రెడ్డి రంగారెడ్డిలపై సీఎల్పీ మీటింగ్ లో చర్చించనున్న సీఎం రేవంత్ రెడ్డి

# జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటన.. పైలట్, కో పైలట్‌కు నోటీసులు



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్. ఏప్రిల్ 15**

161 సి ఆర్ పి సి కింద నోటీసులు ఇచ్చిన సీకే పల్లి పోలీసులు రేపు (ఏప్రిల్ 16) విచారణకు హాజరు కావాలని చిప్సన్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు, పైలట్లకు నోటీసులు విండ్ షీల్డ్ దెబ్బతింటే హెలికాప్టర్‌ను ఏ విధంగా టేకాఫ్ చేశారని.. డెస్టినేషన్ పాయింట్‌కు వెళ్లకుండా హెలికాప్టర్‌ను ఎక్కడికి తీసుకెళ్లారనే కోణంలో విచారించనున్న పోలీసులు కుంటిమద్ది హెలిపాడ్‌లో ఏం జరిగిందన్న దానిపై వివరణ ఇవ్వాలంటూ పైలట్ అనిల్ కుమార్‌తో పాటు కో పైలట్ శ్రయాజ్ జైన్‌కు నోటీసులు.

# ఏపీలో ఇక ప్రభుత్వ కార్యాలయాలకు సౌర వెలుగులు!



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

ఆంధ్ర ప్రదేశ్ లో ప్రభుత్వ కార్యాలయాలపై(రూఫ్టైప్) 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎన్ టిపిసి విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్తో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పంద వ్యవధిలో సుమారు రూ.2,957కోట్లు ఆదా అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో వినియోగించే విద్యుత్కు యూనిట్కు సగటున రూ.6-8 వరకు చెల్లించాల్సి వస్తోంది. సౌర విద్యుత్ వాడితే ఈ మొత్తం సగానికి సగం తగ్గే అవకాశముందని అంచనా.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అమలాపురం **నివాస్ న్యూస్ ప్రతినిధి** అగ్ని ప్రమాదాలను నివారించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు 'అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి' అనే ఇతివత్తంతో అగ్నిమాపక సేవల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారోత్సవాలకు సంబంధించిన కరపత్రికను అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపద సమయాలలో ప్రజల ప్రాణాలను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజలందరూ అవగాహన పెంపొందించుకొని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ ప్రజలందరి బాధ్యతని కలెక్టర్ తెలిపారు.

# కేతావత్ సంతోష్ కుమార్ హల్దీ ఫంక్షన్ లో పాల్గొన్న బంధుమిత్రులు....







సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 15 నివాస్ న్యూస్ ప్రతినిధి: ఓడిఎఫ్ ఈ రోజు హల్ది ఫంక్షన్ లో కమల మధు నాయక్ కనిష్ట పుత్రుడు సంతోష్ కుమార్ హల్ది ఫంక్షన్ లో కంసల్య చెన్నా నాయక్ సవిత చిరంజీవి మాధవి సందీప్ కుమార్ సరోజన బలరాం నాయక్ అరుణా తులసి రామ్ వనిత రాజు నాయక్ లావుడియా పల్లవి రాజు నాయక్ రాజేశ్వరి లాలు నాయక్ శ్రీదేవి విజయ్ రాధా రాజు రజిత శంకర్ కృష్ణవేణి విఠల్ కుమార్ వసంత మొదలైన వారు పాల్గొని ఆటపాటలతో హల్ది ఫంక్షన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది

# ఎస్ సి వర్గీకరణ,బి సి కులగనన మరియు భూభారతి చట్టం అమలు చేసిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన భూక్యా సురేష్ నాయక్.





ఖమ్మం జిల్లా ఏప్రిల్ 15,నివాస్ న్యూస్ ప్రతినిధి:-. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఎస్ సి వర్గీకరణ జీ ఓ పాస్ చేసిన సందర్భంగా,భూ భారతి మరియు బి సి కులగణన నిర్వహించి బి సి లకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీ లో ఆమోదించడం,ఎస్ సీ వర్గీకరణ అమలు ద్వార నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ జారీచేసి తద్వార సుమారు 20 వేల ఉద్యోగ పోస్ట్ ల భర్తీ కి అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న నిర్ణయాలకు సంతోషిస్తూ సంబరాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మరియు తెలంగాణ మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు. బొందయ్య,బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల. వీరభద్రం,మైనారిటీ అధ్యక్షులు హుస్సేన్,సేవాదళ్ అధ్యక్షులు గౌస్, ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు కొత్తా.సీతారాములు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల.సౌజన్య, కార్పొరేటర్లు, నాయకులు,అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విమానాశ్రయాలకు దీటుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో త్వరలో జరగనున్న భారీ పునర్నిర్మాణ పనుల దృష్ట్యా ప్రయాణికులకు అసౌకర్యం కలుగునుంది, విమానాశ్రయాలకు దీటుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ నిర్మాణ పనులు చేపట్టనుంది.. దీంతో రైల్వే ఉన్నతాధి కారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 100 రోజుల పాటు స్టేషన్ పరిధిలోని మొత్తం ఆరు ప్లాట్‌ఫామ్‌లను మూసి వేస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో దాదాపు 120 రైళ్లను చర్లపల్లి రైల్వే జంక్షన్ కాచి గూడ, నాంపల్లి, స్టేషన్లకు దారి మళ్లించనున్నారు. రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం లో భాగంగా భారీ స్కై కాంకోర్స్ లిఫ్టులు ఎస్కలేటర్లు,ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌లను నిర్మించననున్నా రు. ఇందులో 110 మీటర్ల వెడల్పు, 120 మీటర్ల పొడవుతో నిర్మించనున్న భారీ స్కై కాంకోర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అందులో రిటైల్ ఔట్‌లెట్స్, రెస్టారెంట్లు, కియోస్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. ముందుగా ప్లాట్‌ఫాం నెం.2%-3, 4-%5లలో దాదాపు 50 రోజుల పాటు పనులు కొనసాగనున్నా యి. అక్కడ పనులు పూర్తి అయిన వెంటనే నాలుగు ప్లాట్‌ఫామ్స్‌ను ప్రారంభిస్తా రు.అనంతరం ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు పనులు ప్రారంభిస్తారు.

# వచ్చే నెల 12 నుంచి ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**



మే 12 నుంచి 20వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్ష తేదీలను కూడా విడుదల చేసింది కూటమి సర్కార్, ఈరోజు నుంచి ఫీజులు చెల్లించవచ్చు. 22వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఈ పరీక్షలను ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 12 వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. త్వరలో సబ్జెక్టుల వారీగా షెడ్యూల్ అందుబాటులోకి రానుంది. ఇంటర్ ఫస్టియర్ 70 శాతం మంది ఉత్తీర్ణత నమోదు కాగా.. ఇంటర్ సెకండ్ ఇయర్ 83 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫలితాలు విడుదల ఏపీ ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్ 70 శాతం మంది ఉత్తీర్ణత నమోదు కాగా.. ఇంటర్ సెకండ్ ఇయర్ 83 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ సెకండియర్ పరీక్షా ఫలితాల్లో కృష్ణా జిల్లా 93 శాతంతో మొదటి స్థానంలో ఉంది. అల్లూరి, అనకాపల్లి జిల్లాలు 73 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచాయి. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగిన పరీక్షలకు దాదాపు 10,58,892 మంది విద్యార్థులు హాజరయ్యారు. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా ఏప్రిల్ 12న ఫలితాలను విడుదల చేయడం గమనార్హం.

# కోరుకొల్లులో అంబేద్కర్ మండపం ప్రారంభం

పాలకోడేరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కోరుకొల్లులో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ మండపాన్ని గ్రామ సర్పంచి మంతెన భారతి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంతెన వెంకట ప్రహ్లాదరాజు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ మంతెన యోగింద్రబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. అంబేద్కర్ ఒక మతానికో, కులానికో, వర్గానికో చెందిననవాడు కాదని యావత్తు ప్రపంచానికి చెందిన వ్యక్తి అన్నారు.

# ప్రేమించాడు పెళ్లి చేసుకున్నాడు మధ్యలో వక్ర బుద్ధి తో తల్లిదండ్రులు ని కాదని నమ్ముకుని వచ్చిన ఆమె ను గొంతు నులిమి చంపాడు..మానవ మృగం

కొందరి ఆడ పిల్లలకు. ఈ వార్త తల్లిదండ్రులు ఏది చేసినా మీ మంచి కోసమే మీరు తప్పితే వారికి వేరే లోకం లేదు...ఏది సంపాదించిన మీకోసమే మీ బాగు కోసమే ఆలోచన చేయండి వారిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అలా మూడు సంవత్సరాలు వారి దాంపత్య జీవితం సాఫీగా సాగింది! ప్రస్తుతం ఆమె నిండు గర్భిణి. భర్త ప్రవర్తనలోని మార్పును గమనించిన భార్య అతడిని నిలదీసింది. దీంతో విచక్షణ కోల్పోయిన అతను భార్య గొంతును గట్టిగా నొక్కేశాడు. ఈ క్రమంలో సదరు మహిళ అపస్మారక స్థితిలోకి వెళ్లింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు

**విశాఖ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

దువ్వాడ. గెద్దాడ జ్ఞానేశ్వర్, అనూష దంపతులు మధురవాడలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. వేర్వేరు కులాలకు చెందిన వీరు 2022లో ప్రేమ వివాహం చేసుకున్నారు. అతడు ప్రస్తుతం రెండు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు నడుపుతున్నాడు. వివాహమై రెండేళ్లు దాటినా భార్యను ఇంత వరకు తల్లిదండ్రులకు పరిచయం చేయలేదు. వివాహం జరిగిన విషయాన్నీ వారికి చెప్పకుండా నగరంలోనే ఉద్యోగం చేస్తున్నానని నమ్మించాడని పోలీసులు తెలిపారు. అత్తమామల వద్దకు వెళ్దామని ఆమె ఎప్పుడు అడిగినా ఏవేవో కారణాలు చెప్పి తప్పించుకుంటూ వస్తున్నట్లు వివరించారు. ఓసారి తనకు క్యాన్సర్ వచ్చిందని, విడాకులు తీసుకుని వేరే పెళ్లి చేసుకోవాలని భార్యను మోసగించే ప్రయత్నం చేశాడని చెప్పారు. నీతోనే జీవితమని ఆమె తెగేసి చెప్పేయడంతో వీరి మధ్య తరచుగా మాటల యుద్ధం జరిగేదని గర్భిణిగా ఉన్న అనూషకు నెలలు నిండగా సోమవారం ఆసుపత్రిలో చేరాల్సి ఉంది. ఆసుపత్రికి తోడు తీసుకెళ్లేందుకు అమ్మమ్మను రెండు రోజుల క్రితం వారి ఇంటికి పిలిచింది. ఆదివారం రాత్రి భర్తతో కలిసే పడుకుంది. ఇదే అదనుగా భావించిన జ్ఞానేశ్వర్ సోమవారం తెల్లవారుజామున నిద్రలో ఉన్న భార్యను పీక నులిమి హత్య చేశాడని పోలీసులు తెలిపారు. ఉదయమైనా మనుమరాలు ఉలుకూ పలుకూ లేకుండా ఉ ండటంతో అమ్మమ్మ కంగారు పడి జ్ఞానేశ్వర్‌ను పిలిచిందన్నారు. అతడు ఏమీ ఎరగనట్లు స్థానికులతో కలిసి కేజీహెచ్‌కు తీసుకెళ్లాడని అప్పటికే ఆమె మృతి చెందినట్లు



వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. దీనిపై సమాచారం అందుకుని జ్ఞానేశ్వర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడని తెలిపారు. అనూష తల్లికి చూపులేకపోవడం, తండ్రి నాలుగేళ్ల క్రితం మృతి చెందడంతో పెద్ద దిక్కు లేకుండా పోయిందన్నారు. ప్రేమ పేరుతో నిందితుడు ఆమెను నమ్మించి వివాహం చేసుకున్నాడని ఆపై వదిలించుకునే ప్రయత్నాలు చేసినా కుదరకపోవడంతో హత్య చేశాడని వివరించారు.

# వెస్ట్ బెంగాల్ హింసల పై అలజడి ఆపాలి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

వెస్ట్ బెంగాల్ లో హిందువుల మీద దాడులు , హత్యలు ఆపాలి ప్రజలను కాపాడాలి, సీఎం మమతా బెనర్జీ ( వక్ఫ్ సవరణ చట్టం ప్రకారం తరువాత) కనుసన్నలలో జరుగుతున్న హిందువుల మీద జరుగుతున్న హత్యా కాండ వెంటనే నిలిపి వేయాలని ప్రజలను కాపాడాలి సి నా సీఎం మమతా బెనర్జీ ఒక మతం బిడ్డలను నాశనం చేసే చర్యలు అరికట్టాలని సుప్రీం కోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి వెస్ట్ బెంగాల్ గవర్నర్, వెస్ట్ బెంగాల్ చీఫ్ జస్టిస్ కు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము కి, వినతి పత్రాలు పంపి నట్లు తెలిపారు. గవర్నర్ నివేదిక తెప్పించుకుని వెస్ట్ బెంగాల్ లో రాష్ట్ర పతి పాల న విధించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. బంగ్లాదేశ్ లో జరిగిన హిందువుల మీద దమన కాండ భారత దేశంలో జరుగడం అన్యాయం అక్రమం అని పిట్టా శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులకు (ధైర్యం చెప్పాలని), తమ సంతాపం సానుభూతి ప్రకటించారు. చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వం వహిస్తున్న భారత దేశం లో అల్లర్లు గొడవలు సృష్టించి శాంతి భద్రత లు లేకుండా చేసి దేశాన్ని బలహీన పర చాలిని సీఎం మమత బెనర్జీ (వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం తరువాత) కుట్రలు చేయడం పట్ల సర్వత్ర నిరస నవ్యక్తం చేస్తూ న్నారని, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా సుమో టో కేసు గా కేసు విచారించి



ప్రజలకు రక్షణ కల్పించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. కేసు విచారణ జరిపి అవసరం అయితే రాష్ట్ర పతి పాల న విధించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు

# కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఫ్లై ఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం.



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

ఎలక్ట్రిక్ బైక్ ను ఢీకొట్టిన డీసీఎం. తల భాగం పై నుండి వెళ్లిన డీసీఎం వ్యాన్ టైర్లు.బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి.మృతుడి వివరాలు తెలియాల్సి ఉ ంది.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.

# ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

సొంత పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మంత్రి పదవులు కోరే వాళ్లు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే వారికే నష్టమని స్పష్టం చేశారు. ఎవరికి పదవులు ఇవ్వాలో అధిష్టానం చూసుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యేలెవరూ సోషల్ మీడియాను వాడడం లేదని ఫైర్ అయ్యారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి సూచించారు.

# ఏపీ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ గా అంజనీ కుమార్ నియామకం



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

సీనియర్ ఐపీఎస్ అధికారి అంజనీ కుమార్ కు కీలక పదవి దక్కింది. ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ గా నియామకం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇటీవల ఏపీకి వచ్చారు సీనియర్ ఐపీఎస్ అధికారి అంజనీ కుమార్. అయితే ఈ నేపథ్యంలోనే తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లిన సీనియర్ ఐపీఎస్ అంజనీ కుమార్ కు పోస్టింగ్ ఇచ్చింది చంద్రబాబు నాయుడు సర్కార్. ఏపీ జైల శాఖ డైరెక్టర్ జనరల్ గా అంజనీ కుమార్ నియామకం అయ్యారు. ఏపీ రోడ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ గా అభిలాషను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ గా అంజనీ కుమార్ నియామకం తెలంగాణ నుంచి ఏపీకి వచ్చిన సీనియర్ ఐపీఎస్ అంజనీ కుమార్ కు పోస్టింగ్ ఇచ్చిన ఏపీ ప్రభుత్వం ఏపీ రోడ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ గా అభిలాషను నియమిస్తూ ఉత్తర్వులు జారీ.

# బొట్టు పెట్టుకుందంటే భ్రమే...!

**ఫ్యామిలీ లేడీగా కనిపించిన గాంజాయి స్మగ్లర్..!**
**సంప్రదాయ చీరకట్టు !**
**అమాయకపు బొట్టు !**
**సింపుల్ ఫ్యామిలీ లేడీలా..!**
**ఎయిర్పోర్ట్ అధికారులకు షాక్ ఇచ్చిన గంజాయి స్మగ్లర్ లేడీ..!**
**సాంప్రదాయ పద్ధతిలో స్మగ్లింగ్కు భారీ స్కెచ్..!**
**దాన్నిబట్టి బాయిల్ చేసిన ఎయిర్పోర్ట్ అధికారుల ప్లాన్ సక్సెస్.. !**
**హైబ్రీడ్ గంజాయితో నిండి ఉన్న బ్యాగ్.!**
**చూస్తే గుండె గుబెల్..!**



**హైద్రా భాధ్ నివాస్.న్యూస్ ఎప్రిల్ 15**

మహిళలు చదువుల్లో, ఉద్యోగాల్లో పురుషులతో పోటీ పడడం అభినందనీయం. కానీ అదే మహిళలు నేర కార్యకలాపాల్లో ముందుండటం ఇప్పుడు సమాజాన్ని కలవరపెడుతోంది. కేరళలోని నేదుంబస్సేరి విమానాశ్రయంలో చెక్ చేస్తున్న సమయంలో, తమిళనాడుకు చెందిన తులసి అనే మహిళ గంజాయితో పట్టుబడింది. ఆమె బ్యాగులో 1.190 కిలోల హైబ్రీడ్ గంజాయి లభించింది. దీని విలువ సుమారుగా రూ. 35 లక్షలు అని అధికారులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీకి ఆమె ప్రవర్తన సందేహాస్పదంగా అనిపించడంతో, తనిఖీలు జరపగా ఈ గంజాయి బయటపడింది. ప్రస్తుతం పోలీసులు ఆమెను విచారిస్తున్నారు ఆమె ఒక పెడ్లరా

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు**



**ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

కన్నాయిగూడెం మండల కేంద్రంలోని గుర్రేవుల గ్రామానికి చెందిన వాసంపెల్లి ముత్తమ్మ ఇటీవల అనారోగ్య కారణంచేత మరణించడం జరిగింది వాసంపెల్లి ముత్తమ్మ పెద్దకర్మ ఉన్నందున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోని వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల పార్టీ ఇన్చార్జి జాడి రాంబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం నాగేష్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నెంబర్ ములుగు జిల్లా సునార్కని రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీదరి సుమన్, మండల సీనియర్ నాయకులు బొగ్గుల సుధాకర్, గడ్డం లచ్చు బాబు, చిట్యాల అరుణ్ కుమార్,తడకల మధుకర్, పల్ల శ్రీను, రాంబాబు, సమ్మయ్య, నరేష్, మాదాసు రాజేందర్ పాల్గొన్నారు.

# మన మిత్ర కాంపెయిన్ పై అవగాహన ఎం పి డి ఓ

అల్లవరం **నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రజలకు వివిధ శాఖల సేవలు వారి మొబైల్ వాట్సాప్ ద్వారా పొందే లా రూపొందించిన మన మిత్ర పై ఈ రోజు నుండి సచివాలయం సిబ్బంది ప్రజల వద్దకు వెళ్లి వాళ్ళ మొబైల్ ఫోన్లు లో 9552300009 నంబర్ సేవ్ చేసి కరెంట్ బిల్లు చెల్లింపు, టి టి డి సేవలు, ఇతర ప్రముఖ దేవాలయాలు దర్శనాలు, ఆర్టీసీ టికెట్ రిజర్వేషన్, రెవిన్యూ సేవలు , పి జి ఆర్ ఎస్ ఫిర్యాదు స్థితి చెక్ చేయడం వంటివి ఎలా చేసుకోవచ్చో అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం ను ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ బో డ స కర్రు లో పరిశీలించి ప్రజలకు, సచివాలయం సిబ్బంది కి అవగాహన కల్పించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం కార్యదర్శులతో లో సమావేశం నిర్వహించారు.

# విద్యార్థినికి సత్కారం



అమలాపురం **నివాస్ న్యూస్ ప్రతినిధి** :ఉప్పలగుప్తం మండలం ఎన్ కొత్తపల్లి గ్రామానికి చెందిన గోసంగి సురేష్ సునీత దంపతుల కుమార్తె గోసంగి రమ్యశ్రీ ఇంటర్ లో971మార్కులతో మండలంలో ప్రథమస్థానం సాధించడం ఎంతో సంతోషంఅనిమండల మాల జేఏసీ నాయకులుఅన్నారు.జేఏసీ కన్వీనర్ కుంచే బాబులు ఆధ్వర్యంలోజరిగిన సత్కార కార్యక్రమంలో మండల డిఆర్డిఏ ఏపిఏం అయితాబత్తుల సురేంద్ర తాళ్ల రవి దేవరపల్లి వెంకటేశ్వరావు గిడ్ల రమేష్ దేవరపల్లి రాంబాబు వస్కా మల్లేశ్వరావు పండుఅంబేద్కర్ జనిపెళ్ల సంపత్ ధోనిపాటి రాంబాబు, పరమట మురళి జనిపెళ్ల శివాజీముత్తాబత్తులవెంకటరమణపోతురాజు రమేష్ నల్లా వెంకన్నబాబు గోడ బాబులు యాళ్ల పల్లయ్య గోసంగి శ్రీను, యాళ్ల సత్తిబాబు గ్రామ పెద్దలుపాలుగొనిభవిష్యత్ లోఉన్నతశిఖరాలుచేరుకోవాలని అందరు ఆశీర్వదించారు.

# ఖమ్మం జిల్లాలో తీవ్ర విషాదం

## గంట వ్యవధిలోనే భార్య, భర్తలు మృతి!

ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 15 నూరేళ్లు నీతోడై నడుస్తానని అగ్ని సాక్షిగా ఏడగులు వేసి తన వెంట వచ్చిన భార్య..తనని వదిలి వెళ్లిపోయింది. అన్యోన్యంగా ఉండే భార్య కళ్ళ ముందే మరణించడంతో.. ఆ భర్త హృదయం చలించిపోయింది. భార్య మరణవార్త విన్న ఆ భర్త ఒక్కసారిగా షాక్‌కి గురయ్యాడు. భార్య మరణాన్ని తట్టుకోలేక గంటల వ్యవదిలోనే గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషాదకరమైన ఘటన ఖమ్మం జిల్లాలోని రామచంద్రపురంలో చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నీవెంటే నేను అంటూ ఒకరి తర్వాత ఒకరు వృద్ధ దంపతులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. గంట వ్యవధిలోనే




భార్యాభర్తలు బాధాటి యశోద (76), హనుమ రెడ్డి ( 81) మృతి చెందారు. భార్య యశోదపై దర్వాజ పడంతో ఆమెకు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో అమెను హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. భార్య మరణవార్త విన్న హనుమరెడ్డి షాక్‌కు గురయ్యాడు. నూరేళ్లు తోడై నడుస్తానని అగ్ని సాక్షిగా ఏడగులు వేసి తన వెంట వచ్చిన భార్య..తనను వదిలి వెళ్లి పోవడంతో హనుమంతు రెడ్డి గుండె చలించిపోయింది. ఎంతో అన్యోన్యంగా ఉండే భార్య మరణాన్ని జీర్ణించుకోలేక హనుమంతు రెడ్డి గుండెపోటుతో చనిపోయాడు. గంటల వ్యవధి లోనే ఇద్దరు వృద్ధ దంపతులు మృతి చెందడంతో రామచంద్రాపురం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆక్వాకు రిలీఫ్ ప్యాకేజీ ప్రకటించాలి

భీమవరం : **నివాస్ న్యూస్ ప్రతినిధి** సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రిలీఫ్ ప్యాకేజీని తక్షణం ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ట్రంప్ టారిఫ్‌లతో పది రోజుల నుంచి ఆక్వా రైతులకు కంటి మీద కునుకులేదని, ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. సుంకాలపై అమెరికా 90 రోజులు మినహాయింపు ఇచ్చినా సిండికేట్ మాయాజాలం పాత ధరకే రొయ్యలను కొనుగోలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వంద కౌంట్ కిలో రొయ్యల ఉత్పత్తికి రూ.260 ఖర్చవుతోందని, గిట్టుబాటు ధర కల్పించడం మానేసి ముఖ్యమంత్రి చంద్రబాబు కిలో రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతిదారులకు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఈ ధర కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సిపిఎం ఆధ్వర్యాన ఆక్వా రైతుల సదస్సు ,మంగళవారం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ముఖ్య అతిథి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆక్వా సలహా మండలి జూమ్ సమావేశం సోమవారం జరిగిందని, ప్రభుత్వ పెద్దలు, ఎంఎల్‌ఎలు, మంత్రులు, ఎగుమతిదారులు, పారిశ్రామికవేత్తలు అంతా తిట్టుకుని సమావేశం అర్ధాంతరంగా ముగించేశారని తెలిపారు. కనీసం ఆక్వా రంగ సమస్యలపై ఉమ్మడిగా ఆలోచన చేయలేదన్నారు. ఆక్వా రంగ సమస్య అంతర్జాతీయ సమస్య అని తెలిపారు. అమెరికా వాణిజ్య యుద్ధం చేస్తోంద న్నారు. ఆక్వా ఉత్పత్తులపై 26 శాతం సుంకాన్ని విధిస్తే కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తోందని నిలదీశారు.

# ఈనెల 21న తెలంగాణ ఇంటర్ ఫలితాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ముగించబడ్డాయి, మరియు ఇప్పుడు విద్యార్థులు ఫలితాలను కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. సమయంలో, విద్యార్థుల మనసులో టెన్షన్ పెరిగిపోతున్నది, అలాగే వారు ప్రశాంతంగా విరామం తీసుకోవాలని కోరుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రస్తుతం, పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం మూల్యాంకనంలో కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. పరీక్ష ఫలితాలు విడుదలయ్యాక, ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రశ్నాపత్రాలను మరోసారి వేరిఫై చేయడం జరుగుతుంది. అలాగే, అధికారులు ఎలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొత్తం వాల్యుయేషన్, మార్కుల డిజిటలైజేషన్ వారం రోజుల్లో పూర్తి చేయాలని తెలుస్తోంది. తెలంగాణ ఇంటర్ బోర్డు ఏప్రిల్ 21న ఇంటర్ ఫలితాలను విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తుంది. ప్రతిసారి ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన తరువాత, రీ వాల్యుయేషన్‌కు అవకాశం ఉంటుంది. దీని కోసం ప్రతి సబ్జెక్టుకు 600 రూపాయలు వసూలు చేయబడతాయి. విద్యార్థులు తమ ఫలితాలను https://tgbie.cgg.gov.in లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. వాట్సప్ ద్వారా కూడా ఫలితాలను పొందడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

# అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగింపు


## పెద్దపల్లి జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు




**పెద్దపల్లి, జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ల భారత ఆర్మీ రిక్రూట్మెంట్ 2025-26 సంవత్సరానికి అగ్నిపథ్ పథకం కింద అగ్ని వీర్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ గడువును అధికారికంగా ఏప్రిల్ 25 వరకు పొడిగించడం జరిగిందని, ఆశావాహ అభ్యర్థులు దేశ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఈ గడువు పొడగించారని తెలిపారు.ల ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 25 లోగా www.joinin dianarmy.nic.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు.

# నాటు సారా నిర్మూలనకై చైతన్యం కల్పిస్తున్న ఎక్సైజ్ అధికారులు



అమలాపురంనివాస్ న్యూస్ ప్రతినిధి :నాటు సారా నిర్మూలనకై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నవోదయ 2.0 కార్యక్రమం పేరిట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న ప్రచారంలో భాగంగా అమలాపురం సీఐ టీవీ వి ఎస్ సత్యనారాయణ, రూరల్ మండలం రెడ్డిపల్లిలో బుర్రకథ కళా ప్రదర్శన కళాకారులుచే కళాజాత నిర్వహిస్తున్నారు. గంజాయి నాటు సారా వైపు చూడవద్దని అవి కుటుంబాన్ని మనుషుల జీవితాన్ని నాశనం చేస్తాయని అవగాహన కల్పిస్తున్నారు...

# కావలి నియోజకవర్గ కార్యాలయంలో కోలా కమలేష్ కి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు.



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధిజనసేన పార్టీ కావలి టౌన్ జనసైనికుడు కోలా కమలేష్ బైకు ఆక్సిడెంట్ వలన ఆకస్మిక మరణము చెందడం తీరని లోటు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ వారి పటానికి కావలి నియోజకవర్గ కార్యాలయంలో పూలతో ఇంచార్జ్ అళహరి సుధాకర్ నాయకులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములోబాలు, మస్తాన్, ఆలా శ్రీనాథ్, కృష్ణయ్య, మురళి, వెంకీ, రవి, యానాది, రాజేంద్ర ప్రసాద్, నాగరాజు, బాబు, మునితాత, ప్రకాష్, వెంకటేశ్వర్లు, దాసు, ఏడుకొండలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు




విడవలూరు .నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం విడవలూరు గ్రామం మన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అవార్డుగ్రహీత స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు విడవలూరు, మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు నిర్వహించుట జరిగినది సదరు కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొనడం అయినది...

# చౌకచర్ల లో నూతన చర్చి ప్రారంభోత్సవం



విడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం చౌక చర్ల గ్రామంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో నూతనంగా చర్చిని స్థానిక టిడిపి నేత కోళ్లు వెంకయ్య ఆధ్వర్యంలో నిర్మించారు. నూతన చర్చిని స్థానిక టిడిపి నాయకుడు ఓగు నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చర్చి నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే కి వారు ధన్యవాదాలు తెలిపారు

# దగదర్తి మండల అభివృద్ధికి ఎమ్మెల్యే నాయకత్వంలో కలిసి పనిచేస్తా



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ఫౌండర్ వింజం మురళీ మోహన్ మంగళవారం రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. దగదర్తి మండల అభివృద్ధికి ఎమ్మెల్యే నాయకత్వంలో కలిసి పనిచేస్తానని తెలిపారు.

# అంకయ్యను అభినందించిన ఎమ్మెల్యే కావ్యా



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన దానం అంకయ్య మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఉగాది పురస్కారాల్లో జానపద రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు అంకయ్య కళారత్న (హంస) అవార్డును మంత్రి కందుల దుర్గేష్ చేతులమీదుగా అందుకున్నారు. కళారత్న అవార్డును అందుకొని కావలి కి కీర్తి ప్రతిష్టలు పెంచినఅంకయ్యను ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోగ్రామనాయకుడు గుర్రం సునీల్ కుమార్, పాల్గొన్నారు..

# కార్యకర్తలకు టోపీలను బహూకరించిన కావలి శాసనసభ్యులు



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సమస్య మీది పరిష్కారం నాది కార్యక్రమాన్ని ఎంతో అభిమానించి తనవంతుగా కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రియ శిష్యుడు షేక్ అలహర్, ఇంటింటికి ఎమ్మెల్యే లోగో తో కూడిన టోపీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వీకరించారు. అనంతరం కార్యకర్తలకు బహుకరించటం జరిగింది..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తొలి విడుత చెక్కుల పంపిణీ!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలో పేదల కల అయిన సొంతింటి ఆశయాన్ని సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. పథకం తొలి దశలో అత్యంత పేదలైన, నిజమైన అర్హులకే ఇండ్లు మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఇంది రమ్మ ఇళ్ల చెక్కుల పంపిణీ షూరు చేశారు. మంగళవారం శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సమావేశంలోనే ఇందిరమ్మ ఇండ్ల చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా జిల్లాలకు సంబంధించిన 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల చెక్కులను పంపిణీ చేశారు. అందులో రంగారెడ్డి, సూర్యాపేట, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్ నగర్, సిద్దిపేట జిల్లాల వాసులు ఉన్నారు. ఇందిరమ్మ ఇల్లులో మొట్టమొదటి బిల్లును దేవరకద్రకు చెందిన తెలుగు లక్ష్మి, మరికొందరు లక్ష రూపాయల చెక్కును అందుకున్నారు. కాగా, శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

# రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ గడువు ముగిసినట్లా? ఉన్నట్లా?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,వర్గాలకు చెందిన నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తుంది, రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక చేయూత ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిం చింది, తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకం ఆన్లైన్ దరఖాస్తుల గడువు నిన్నటితో ముగుస్తుండగా మరోసారి పొడిగిస్తున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. కానీ తీరా దరఖాస్తు చేసు కుందామని సంబంధించిన వెబ్సైట్ ఓపెన్ చేయడంతో దరఖాస్తు గడువు 14వ తేదీతో ముగిసిందని, వెబ్సైట్ క్లోజ్ చేశామనే సమాచారంతో నిరుద్యో గుల్లో గందరగోళం ఏర్ప డింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన ఐదు లక్షల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడంలోని పలుసమస్యలను గుర్తిం చిన ప్రభుత్వం తొలుత ఈనెల 14 వరకు గడువు పొడిగించినప్పటికీ చివరి మూడు రోజుల నుండి సర్వర్ ప్రాబ్లంతో అనేక మంది నిరుద్యోగులు దరఖాస్తూ చేసుకోలేక పోయారు. దీంతో మరోసారి ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం



కల్పించిందని సోషల్ మీడియాలో ప్రచా రం జరగడంతో నిరుద్యో గులు సంతోషించారు. కానీ దరఖాస్తు చేసుకోవ డానికి మీ సేవకి వెళ్లి ప్రయత్నించగా సంబంధిత వెబ్సైట్ లో మాత్రం దరఖా స్తు గడువు ముగిసిందని ఉండడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతు న్నారు

# మంగళవారంరోజు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఐ.ఏ.ఎస్ ని. కలిసి భారీ వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని వినతి పత్రం

## ఇచ్చిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

ములుగు జిల్లా మంగపేట మండలం మరియు ఏటురునాగారం మండల పరిధిలో 07.13. తేదీన కురిసిన భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 3.000 ఎకరాలు వరి పంట కింద పడిపోయి వడ్లు రాలిపోయి నష్టపోయినట్టు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఐల ఏ.ఎస్ .కి వినతి పత్రం ఇచ్చి వివరించడం జరిగింది అదేవిధంగా చాలా రైతులు కౌలు రైతులు పట్టా లేని రైతులు భూమి ఎక్కువ ఉండి పట్టాలో తక్కువ ఉన్న రైతులు కూడా ఉన్నారని ఫీల్డ్ లో చూసి వారికి కూడా నష్ట పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి కాకులమర్రి ప్రదీప్ రావు , పోరిక గోవిందు నాయకు, మల్క రమేష్ గారు, వావిలాల పోశయ్య, తక్కెళ్ళపెల్లి మోహన్,



రైతులు ఎస్.కె. అసైన్, జాడి భోజరావు, కొండగుర్ల ముత్తయ్య, దాసరి బుజ్జన్న, కొప్పుల వెంకట్రావు, జాడి సమ్మయ్య, ఎండి అబ్బార్, వావిలాల కిషోర్, ఎండి, ముస్తఫా, ఎస్.కె ఖలీల్, కటుకూరి రాఖి, తదితరులు పాల్గొనడం జరిగింది

# రాజన్న సన్నిధిలో పోటెత్తిన భక్తులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 15**

ములవాడ వరుసగా సెలవులు రావడంతో వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. సోమవారం భక్తులతో ఆలయ క్యూలైన్లు నిండిపోయాయి. దీంతో స్వామివారిని దర్శించుకునేందుకు సుమారు నాలుగు గంటల సమయం పట్టింది. బ్రేక్ దర్శనం క్యూలైన్లలోనూ భక్తులు భారీగా ఉన్నారు. స్వామి వారికి ఎంతో ఇష్టమైన కోడె మొక్కు చెల్లించుకునేందుకు భక్తులు బారులుదీరారు.

రాజన్న సేవలో హైకోర్టు జడ్జీలు వేములవాడ : వేములవాడ రాజన్నను సోమవారం తెలంగాణ, రాజస్థాన్, ఏపీ రాష్ట్రాల హైకోర్టు జడ్జీలు ఎన్.తుకరాంజీ, ఎం.లక్ష్మణ్, ఎ.హరిహర నందశర్మ దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రొటోకాల్‌ఆఫీసర్లు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనంతరం స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కు




చెల్లించారు. కల్యాణ మండపంలో ఈవో కె.వినోద్‌రెడ్డి జడ్జిలకు శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట సిరిసిల్ల జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, తహసీల్దార్విజయ ప్రకాశ్‌రావు, ప్రొటోకాల్ ఏఈవో అశోక్ కుమార్, పర్యవేక్షకుడు శ్రీకాంత్‌చార్యులు, సిబ్బందిఉన్నారు.

# పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ బహూకరణ

కపిలేశ్వరపురంనివాస్ న్యూస్ ప్రతినిధి మండల కేంద్రమైన కపిలేశ్వరపురం శ్రీసర్వారాయ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం కంప్యూటర్ , ప్రింటర్, యుపిఎస్ బాక్స్ బహుకరించారు. కపిలేశ్వరపురం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి 1975-76 10 వ తరగతి బ్యాచ్ కు చెందిన రిటైర్డ్ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ గుత్తుల సోమశేఖరం వారి తల్లిదండ్రులైన గుత్తుల కృష్ణమూర్తి, సుబ్బలక్ష్మి, సోదరుడు శ్రీనివాస్ ల జ్ఞాపకార్థం సుమారు 60 వేలు విలువ చేసే వీటిని పాఠశాల హెచ్ఎం వంగాశ్రీనివాస్ కు సోమశేఖరం దంపతులు అందజేశారు. పాఠశాలకు



కంప్యూటర్ అవసరాన్ని హెచ్ఎం శ్రీనివాస్ సోమశేఖర దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వీటిని పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె తాతారావు, పశు వైద్యాధికారి వి వి రమణమూర్తి, పాఠశాల హెచ్ఎంవంగా శ్రీనివాస్ ఎస్ఎంసి చైర్మన్ కొప్పిశెట్టి సతీష్, రిటైర్డ్ టీచర్ కుప్పాల సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమానికి ఊహించని ముగింపు.!

## విద్యార్థి గౌరవానికి గర్జనే తెగింపు.!
## వారు పోరాడారు - రాష్ట్రం వచ్చింది!
## ఇప్పుడు వారి జీవితాల కోసం గళమెత్తే సమయం వచ్చింది !
## విద్యార్థి ఉద్యమకారుల గమ్యం ఏది..?
## ప్రభుత్వ హామీల అడ్రస్ ఏది? హామీలే పాలనగా చెప్పుకున్న వాళ్లు..!
## వాగ్దానాలనే మాయగా మార్చారు!
## చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

హైద్రాబాద్ నివాస్ న్యూస్ ఏ ప్రిల్ 15

ఉద్యమ తపనకు ప్రతిఫలం ఏమిటి?

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మూలస్తంభంగా నిలిచిన విద్యార్థి ఉద్యమం ఇప్పుడు నిలబడే మచ్చగా మిగిలిపోయింది. గుండె లోతుల్లో నుంచీ నినాదించిన యువ గళాలకు ఇప్పుడు మిగిలినదల్లా – కేసుల భారమే, నిరుద్యోగ భారం, నిరాస్యతనిచ్చిన పాలకుల నిష్క్రియత!

1. తలవంచని తలపాగా – ఉద్యమ విద్యార్థి

ఓ ఉద్యమ వీరుని నువ్వైతే – తూటాల వానలో తడిచిన వాడివి, లాఠీల మంటలకీ దిమ్మతిరిగని ధైర్యవంతుడివి! నీ అడుగులు రాష్ట్రానికి మార్గం చూపినవే, కానీ ఆ రాష్ట్రం నీకు మార్గం చూపిన ప్రతాపం ఏదీ లేదు!

"నీవు వేసిన ప్రతి అడుగు – చరిత్ర! కానీ నీ జీవిత ప్రయాణం – ప్రశ్నార్థకం!"

2. పదవుల పై పండిన మోసం – పాలకుల వికృతి గానం

విద్యార్థి ఉద్యమాన్ని ఓ సీటుగా వాడుకున్న నేతలు ఇప్పుడు సింహాసనాలపై గులాబీ పూల పరదాలు! అలాగే ఉద్యమ వీరులు? కేసుల చీకట్లోనే భవిష్యత్తు వెతుకుతున్నారు. పబ్లిక్ కోసం పోరాడినవారికి ప్రశంసలు కాదు, జైలు వారెంట్‌లు మాత్రమే!

3. ఉద్యోగాలు – మాయాజాలపు మంత్రం!

"తెలంగాణ వస్తే లక్ష ఉద్యోగాలు!" – ఇదే నినాదం. కానీ రాష్ట్రం వచ్చాక నోటిఫికేషన్ అనేది కేవలం కల, పరీక్షలే శిక్షగా మారిన రోజులు! ఒక్క ఉద్యోగానికి లక్ష మంది పోటీ – ఇది పోటీ కాదు ప్రజల విశ్వాసంపై మోసం!

"ఉద్యోగ హక్కు కోసం పోరాడిన వారు – ఇప్పుడు ఉద్యోగం కోసం జీవితమే తాకట్టు పెట్టారు!"

4. ఉద్యమాలపై కేసుల మచ్చలు – చరిత్రను మురికెత్తించిన పాలకులు గాంధీ మార్గం అనేవారు ! గాంధీ భవన ముందు కూర్చుంటే 307 వేయడం ఏ ధర్మం? ప్రజా గొంతుకలు వినిపించకుండా, జెండాలు పట్టిన చేతులకే జైలు తలుపులు! పార్టీల్లో ఉన్నవారికి పదవులు, ప్రజల పక్షాన నిలిచినవారికి పరాభవమేనా?

5. ఏప్రిల్ 16 – గౌరవానికి గర్జన, చైతన్యానికి శంఖనాదం!

ఏప్రిల్ 16 అనేది ఒక తేదీ కాదు – అది గౌరవం కోసం గళమెత్తే ఘట్టం! అది ఉద్యమానికి తిరిగి ఊపునిచ్చే ఉత్సాహజనకం! అది న్యాయం కోరే యువ గుండె



చప్పుళ్ల ప్రతిధ్వని!

నినాదాలు గాలిలో మింగిపోవద్దు – చరిత్రను మళ్లీ సృష్టించాలి!

"మా ఉద్యమం మాకు దక్కాలి!" "ఉద్యమ వీరులకు న్యాయం జరగాలి!" "తెలంగాణ విద్యార్థికి ఉద్యోగం హక్కే!"

ఈ మూడు నినాదాల కింద, పాలకుల నిద్రను చెదిరేలా, ప్రజా హృదయాలను తాకేలా, నూతన ఉద్యమ చైతన్యానికి ఆరంభం కావాలి!

పోరాటానికి పునాది – విద్యార్థి గర్జన, పాలకుల మోసాలకు ప్రత్యామ్నాయం – ప్రజల భరోసా! న్యాయం కోసం నడిచిన బాటలో ! ఏప్రిల్ 16 న నీతి శంఖం మోగాలి!

ఇది గళమెత్తే సమయం ! ఇది యువ గౌరవ యాత్రకు పిలుపు కోసం ! ఇది తెలంగాణకు నిజమైన ఋణస్వీకార గెలుపు కోసం !

# ఓపెన్ స్కూల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత

## సాధించాలిదూరవిద్య ద్వారా ఉపాధి అవకాశాలు
## చిన్న ఉద్యోగానికీ విద్యార్హతలు ముఖ్యం
## కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 15

కరీంనగర్ జిల్లాలో ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న వారంతా శ్రద్ధతో చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారులి ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో ఏ చిన్న ఉద్యోగానికైనా, ఉపాధి అవకాశాలకైనా విద్యార్హతలు ముఖ్యమని అన్నారు. అందుకే జిల్లా యంత్రాంగం తరపున గత తొమ్మిది సంవత్సరాలుగా 10వ తరగతిలో ఫెయిల్ అయిన పలువురు విద్యార్థులను గుర్తించి గత ఏడాది పదవ తరగతి పరీక్ష రాయించిన విషయాన్ని గుర్తు చేశారు. వీరిలో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల్లో చేరారని అన్నారు అనారోగ్యం, వివాహం, కుటుంబ పరిస్థితులు వంటి వివిధ కారణాల చేత చాలామంది పాఠశాల విద్యను మధ్యలోనే ఆపేసిన వాళ్ళు ఉన్నారని, వారంతా ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ విద్యార్హత రెగ్యులర్ అర్హతకు సమానమేనని అన్నారు. దూర విద్య ద్వారా ఉన్నత విద్య అభ్యసించి అనేకమంది ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారని తెలిపారు ఈనెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదో తరగతి ఓపెన్




స్కూల్ పరీక్షలకు ఫీజు చెల్లించిన విద్యార్థులంతా తప్పక హాజరై పరీక్ష రాయాలని సూచించారు. పాస్ అయిన తర్వాత దూరవిద్యలో డిగ్రీలో చేరాలని సూచించారు. ఓపెన్ స్కూల్ తరగతులు గ్రంథాలయాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని విద్యాధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ... పదవ తరగతికి 421 మంది, ఇంటర్ కి 881 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. చదువు మధ్యలో ఆపిన వాళ్ళు రానున్న విద్యా సంవత్సరంలో ఓపెన్ స్కూల్ లో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# చీరాలను అభివృద్ధి పథంలో నడిపిస్తా... శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య





నివాస్ న్యూస్ ప్రతినిధి చీరాల ఆర్సి ఇంచార్జ్: చీరాల ను అభివృద్ధి పదంలో నడిపించడమే తన ముందున్న లక్ష్యమని శాసనసభ్యులు ఏం ఏం కొండయ్య అన్నారు. మంగళవారం రామన్నపేట పంచాయితీ రావూరిపేట గ్రామం నందు చుండూరు ఆదిశేషమ్మ ప్రాథమిక పాఠశాల నందు ఎనిమిది లక్షల 30 వేల రూపాయలతో అభివృద్ధి పరిచిన స్కూల్ ప్రహరీ నిర్మాణాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాలలో అభివృద్ధి పనుల నిమిత్తం 130 కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. ఇప్పటికి దాదాపుగా 80 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా చీరాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తన కుమారుడు మద్దులూరి మహేంద్రనాథ్ తో కలిసి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముందుగా7 వ పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ శేషయ్య, వేటపాలెం తాసిల్దార్ పార్వతి, ఎండిఓ రాజేష్ బాబు, ఎంఈఓ టీవీ సుబ్బయ్య, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కవతరపు జనార్ధన్, తెలుగుదేశం పార్టీ నాయకులు పొగడదండ రవికుమార్, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చగొడుతున్నారు - సీఎం చంద్రబాబు ఆగ్రహం

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించారు. కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపడ్డారు. తిరుపతి గోశాల అంశం, పాస్టర్ ప్రవీణ్ మరణం, వక్ఫ్ బోర్డు బిల్లు అంశాలతో 3 మతాలను రెచ్చకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఖరి ఎలా ఉందో కళ్లముందు కనిపిస్తోందన్న సీఎం ఆ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతూనే ప్రజల్ని చైతన్య పరచాలని మంత్రులకు చెప్పారు. అధికారుల అవినీతిపై తరచూ చర్చ జరుగుతుండటం సీఎం చంద్రబాబు కేబినెట్‌లో ప్రస్తావించారు. రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదని స్పష్టం చేశారు. ఏ శాఖ పరిధిలోని మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార భరోసా అమలుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఎలాంటి గందరగోళం ఉండకూడదు: మనం తీసుకునే రాజకీయ నిర్ణయాల్లో ఎలాంటి గందరగోళం ఉండకూడదని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు ఏది మంచో అదే నిర్ణయాన్ని మనం తీసుకుంటున్నామని వెల్లడించారు. వైఎస్సార్సీపీ వక్ఫ్ బోర్డ్ బిల్లు అంశంలో 3 రకాలుగా వ్యవహరించిందని తెలిపారు. పార్లమెంట్?లో ఒకలా, రాజ్యసభలో మరోలా, కోర్టులో మరోలా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ నేతల రాజకీయ కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండకడుతూనే, మనం తీసుకున్న నిర్ణయాల్లో ఎలాంటి గందరగోళం లేకుండా చూసుకోవాలని మంత్రులకు స్పష్టం చేశారు. ఏపీని



తొలిస్థానంలో నిలపడమే లక్ష్యం: అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలపడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు తాను ముఖ్యమంత్రిగా ప్రయాణం మొదలుపెట్టిన రోజులను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో బెంగళూరు తొలిస్థానంలో ఉండగా హైదరబాద్‌ను రెండో స్థానానికి తీసుకొచ్చామని అన్నారు. అప్పట్లో తాము తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే నేడు హైదరాబాద్ అన్ని రంగాల్లో ముందుందని అన్నారు. వృద్ధి రేటులో ఇప్పుడు ఏపీ రెండోస్థానంలో ఉందని దీన్ని తొలిస్థానానికి తీసుకెళ్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# మహిళల స్వయం ఉపాధికి కూటమి ప్రభుత్వం కృషి

## -ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం





అమలాపురం /కె, గంగవరం,నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 , : మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. మహిళల్లో ఆత్మ గౌరవం,ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని అయన పేర్కొన్నారు. కె.గంగవరం మండలం లోని,గంగవరం, పేకేరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 6 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు 3 నెలలపాటు (90 రోజులు )కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచ్ ల వారీగా ఉదయం,సాయంత్రం ఇస్తారన్నారు.కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని, కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మంత్రి సుభాష్ ,బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో భర్తలను కోల్పోయిన మహిళలతో పలు చిన్న, సూక్ష్మ, మధ్యతర పరిశ్రమలు ఏర్పాటు చేయించేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కుట్టు మిషన్ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలుకృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపీపీ పంపన నాగమణి, ఏపిఎం దుర్గ, కూటమి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది వానలే వానలు- ఐఎండీ చల్లటి కబురు- నో 'ఎల్ నినో' -

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం చల్లటి కబురు చెప్పింది. మన దేశంలో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని పేర్కొంటూ అంచనాలను విడుదల చేసింది. ఈదఫా మొత్తం వర్షాకాలం సీజన్‌లో 'ఎల్ నినో' తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మంగళవారం దిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. "జూన్ నుంచి సెప్టెంబరు వరకు నాలుగు నెలల పాటు వర్షాకాలం ఉంటుంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీర్ఘకాలిక వర్షపాత సగటు 87 సెంటీమీటర్లు. ఇందులో దాదాపు 105 శాతం మేర సగటు వర్షపాతం ఈసారి వానాకాలం సీజన్‌లో కురవొచ్చు" అని ఆయన తెలిపారు. "ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదు" అని మృత్యుంజయ్ మోహపాత్ర చెప్పారు.

జూన్ వరకు వడగాలులు దడ

ఇప్పటికే దేశంలోని చాలా ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. వాటి వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నెల (ఏప్రిల్) నుంచి జూన్ వరకు వడగాలుల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని ఐఎండీ నిపుణులు అంటున్నారు. దీనివల్ల ప్రభావిత ప్రాంతాల్లోని విద్యుత్ గ్రిడ్‌ల పనితీరుకు ఆటంకం కలగొచ్చు. నీటి కొరత సమస్య ఏర్పడొచ్చు. భారత వ్యవసాయ రంగానికి వర్షపాతమే ప్రధాన ఆధారం.

రైతన్నలకు పండుగ లాంటి వార్త

నేటికీ భారత్‌లోని దాదాపు 42.3 శాతం మంది జనాభాకు ప్రధాన జీవనాధారం



వ్యవసాయ రంగమే. మనదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో 18.2 శాతం వాటా వ్యవసాయ రంగం నుంచే సమకూరుతోంది. దేశంలోని పంట సాగు భూముల్లో దాదాపు 52 శాతం వర్షాధార ప్రాంతాల్లోనే ఉన్నాయి. వర్షాలు కురిస్తే రిజర్వాయర్లు నిండుతాయి. వాటి నుంచే ప్రజలకు తాగునీటిని సప్లై చేయడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు జలాలను పంపిణీ చేస్తారు. అందుకే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుంది అనేది రైతన్నలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద శుభవార్త. ఆందోళనకర అంశం ఏమిటంటే, మన దేశంలో ఏటా వర్షాకాలం(నాలుగు నెలల కాలం)లో వర్షాలు కురిసే రోజులు క్రమంగా తగ్గుతున్నాయి. ఇక ఇదే సమయంలో అతి తక్కువ రోజుల్లో అతిభారీ వర్షాలు కురిసే ఘటనలు పెరుగుతున్నాయి. ఫలితంగా వరద బీభత్సం ఏర్పడి ఎంతో నష్టం వాటిల్లుతోంది. వాతావరణ మార్పుల వల్లే ఈ వైపరీత్యాలు జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు ఫ్రిజ్ లు అందజేత

ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు స్థానిక రెండు అంగన్వాడీ కేంద్రాలకు మంగళవారం ఫ్రిజ్ లు అందజేశారు. ఆయన సొంత నిధులు సుమారు 40వేల రూపాయలతో ఫ్రిజ్ లను కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, ఇతర సామాగ్రిలను భద్రపరుచుకునేందుకు ఈ ఫ్రిజ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



# నా ఊపిరి ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా.

**నా పైన వస్తున్న అపోహాలు మాత్రం ఎవరు నమ్మవద్దు.**
**నాకు రాజకీయ బిక్ష పెట్టింది జగనన్నే.**
**ఆయనతో కలిసి పనిచేయడం నా అదృష్టం.**
**నా 20 ఏళ్ల రాజకీయ ప్రజాప్రస్థానంలో ఇలాంటి అపోహాలు నేనెప్పుడూ వినలేదు.**
**జగనన్న ఎక్కడ పోటీ చేయమంటే ఆయన అభీష్టం మేరకే నడుచుకుంటా.**
**ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వెల్లడి**



సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధిప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఎసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ పై ,వస్తున్న ఆరోపణలు ఆయన ఒక్కసారిగా తిప్పి కొట్టినాడు ,ఒకే పార్టీలో ఉన్న వ్యక్తులు పలువురు తమ రాజకీయ ప్రజాప్రస్థానంపై ఓర్వలేక ,పార్టీ ఫిరాయిస్తున్నాడు అన్న ఆరోపణలు సృష్టించడం ,అవి కాస్త చిలికి చిలికి గాలి వాన లాగా మారడం ,దీని వెనక పార్టీలో పలువురు రాజకీయ కుట్ర దారులు పాత్ర పూర్తిస్థాయిలో ఉందని ,డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ,నాకు రాజకీయ బిక్ష పెట్టింది , వైయస్సార్ కుటుంబం మాత్రమేనని ఆయన అన్నారు, అంతేకాకుండా నా 20 సంవత్సరాల రాజకీయ ప్రజా ప్రస్థానంలో, ఎన్నెన్నో సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ ఏ ఒక్క రోజైనా కూడా వెనకడుగు వేసిన దాఖలాలు కూడా లేవని, ఇలాంటి తాటాకు మాటలకు ఒరిగేది ఏమీ లేదని, ఇలాంటి మాటలు తూటాలుగా పేల్చినంత మాత్రాన నా రాజకీయ ఇమేజ్ ని ఏ మాత్రం కూడా దెబ్బతీయలేదని ఆయన పరోక్షంగా విమర్శించారు, దళిత బిడ్డకి రాజకీయ ప్రజాప్రస్థానంలో ప్రథమ స్థానం కల్పించిన ఏకైక కుటుంబం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం మాత్రమే అని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గర్భంగా చెప్పుకుంటున్నారు, ఇటీవల నాపై వస్తున్న ఆరోపణలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయిస్తున్నాడు అన్న వార్తలు మీడియాలో కోడై కోస్తున్నాయి, అయితే గిట్టని వారు ఎన్ని కుట్రలు కుతంత్రాలు కుళ్ళు రాజకీయాలు చేసినప్పటికీ  కూడా వారికి ఒరిగేది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు దళిత కుటుంబంలో పుట్టిన నాకు గొప్ప రాజకీయ ప్రజాప్రస్థానంలోకి తీసుకువెళ్లి ప్రపంచ స్థాయికి గుర్తింపు తెచ్చిన ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని డాక్టర్ ఆదిమూలపు సురేష్ సగర్వంగా చెప్పుకుంటున్నాడు, నా ఊపిరి ఉన్నంతవరకు, నేను నా కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతామని జగనన్న నడిచిన అడుగులోనే నడుస్తానని, ఆయన మాకు రాజకీయ బిక్ష పెట్టింది ఒక్క వైయస్సార్ కుటుంబం మాత్రమే అని, ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదని, డాక్టర్ ఆదిమూలపు సురేష్ కరాకండిగా తేల్చి చెప్పినారు, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి పబ్బం గడుపుకుంటూ పార్టీలో ఫిరాయిస్తూ రాజకీయ ఊసరవెల్లులు లాగా పార్టీలు ఫిరాయించే నైజం మా నెత్తురు లో కూడా ఉండదు ఉండబోదని డాక్టర్ ఆదిమూలపు సురేష్ కరాకండిగా తేల్చి చెప్పినారు నా ఊపిరి ఉన్నంతవరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లోనే ఆయన చెప్పిన సిద్ధాంతం ప్రకారానికి లోబడి నడుచుకుంటూ ఆయన పోటీ చేయమన్న స్థానంలో మాత్రమే పోటీ చేస్తారని నా సొంత నిర్ణయం ఎప్పటికీ ఉండదని పార్టీ సిద్ధాంతాలకి పార్టీ నియమ నిబంధనలకి అధిష్టానం నిర్ణయం ప్రకారం ఏ రోజుకైనా సరే నడుచుకుంటానని అరిష్టానం మాటే నా మాటగా భావించి పార్టీ సిద్ధాంతాలకు లోబడి పార్టీ రాజకీయ ఎదుగుదల కోసం కృషి చేస్తారని డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు సొంత నియోజకవర్గమైన ఎర్రగొండపాలెం లో గతంలో పోటీ చేసి అప్పట్లో నన్ను ప్రజలు శాసనసభ్యుడిగా గెలిపించుకున్నారని ఆనాటి నుంచి ఈనాటి వరకు అక్కడ ప్రజానీకానికి నాకు నా కుటుంబ సభ్యులకు ఎప్పుడైనా సరే స్నేహితుల్లాగా కొనసాగుతామని, ఆ నియోజకవర్గ ప్రజలుఏ కుటుంబంలో ఏ ఒక్క శుభ కార్యక్రమాలకి పిలిచిన తూచా తప్పకుండా వారి ఆహ్వానం మేరకు కచ్చితంగా హాజరవుతున్నారని అక్కడ ప్రజల కోరిక ప్రకారం కార్యక్రమాలకు వెళ్తున్నారని అంతమాత్రాన ఎర్రగుంటపాలెంలో డాక్టర్ ఆదిమూలపు సురేష్, రాజకీయ రంగ ప్రవేశం చేసాడని, ఇక్కడి నుంచే పోటీ చేస్తున్నాడని, మీడియా కథనాల్లో, వస్తున్న పూర్తిగా ఫేక్ ఫేక్ వార్తలను చూసి ఆశ్చర్యపోయినప్పటికీ, ఇలాంటి కుట్ర కుళ్ళు రాజకీయాలు చేసి నాపై రాజకీయ బురద సల్లటం మంచి పద్ధతి కాదని డాక్టర్ ఆదిమూలపు సురేష్ హితవు పలికారు ఏది ఏమైనప్పటికీ జగనన్న చెప్పిన మాట ప్రకారం ఆయన పక్కన నాకు సీటు కల్పించిన గౌరవం ప్రకారం ఆయన కుటుంబ సభ్యుడిలాగా నన్ను భావించి నా రాజకీయ ప్రజాప్రస్థానంపై ప్రత్యేక దృష్టి సారించి నా దళిత జాతి బిడ్డని ఉన్నత స్థానంలో కూర్చొన పెట్టి ప్రపంచ స్థాయికి గుర్తింపు తెచ్చిన మీ మా మనందరి ప్రియతమ నేత ఆంధ్రుల ముద్దుబిడ్డ, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లోనే నడుచుకుంటానని అందులో ఎలాంటి సందేహం అక్కర్లేదని పార్టీలు ఫిరాయించే నైజం నా నెత్తురు సెమట బొట్టులోనే లేదని ఇలాంటి ఫేక్ న్యూస్ లు పట్ల కార్యకర్తలు నాయకులు ప్రజలు నమ్మవద్దని డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రజానీకానికి మీడియా పరంగా తెలియజేస్తున్నారు. నాపై బురద రాజకీయాలు చేసే పలువురు ప్రజాప్రతినిధులకు ఆ దేవుడు వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని డాక్టర్ ఆదిమూలపు సురేష్ సున్నితంగా చురకలు అంటిస్తున్నారు ఒకే పార్టీ ,ఒకే జెండా ,ఒకే అధినేత ,ఒకే సిద్ధాంతం ఒకే బాట ,ఒకే మాట, అదే మా అజెండా అదే మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అజెండా, ఇకనైనా మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పై అసత్య ప్రసారాలు చేసే వారికి సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్పి తీరుతామని డాక్టర్ ఆదిమూలపు సురేష్ పదేపదే హెచ్చరిస్తున్నాడు

# నందనవనం రోడ్డుకి వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సిందే.

**పూర్తిస్థాయిలో రోడ్డు దెబ్బతిన్న వైనం. ప్రయాణికులకు వాహనదారులకు. నిత్యం తప్పని తిప్పలు. మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోలాబాల వీరాంజనేయ స్వామి ఆ రోడ్డుకి మహర్దశ కల్పించండి.**





సింగరాయకొండ.నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం పరిధిలో ఉన్న జరుగుమల్లి మండలం నందనవనం గ్రామం నుంచి సింగరాయకొండ రావాలి అంటే సుమారు ఒకటిన్నర గంట పైగానే వాహనదారులు ఆ రోడ్డుమీద ప్రయాణించవలసిన దుస్థితి ఏర్పడింది అయితే ఈ రోడ్డు జిల్లా పరిషత్ పరిధిలో ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారు కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ హ్యాట్రిక్ నాయకుడు స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి నందనవనం రోడ్డు విషయంపై అక్కడ ప్రజలు ప్రయాణికులు వాహనదారులు ఎదుర్కొంటున్న నిత్యం ఆ సమస్యపై వెంటనే స్పందించి నందనవనం రోడ్డుకి మహర్దశ తీసుకువస్తారని ప్రజలు కోరుకుంటున్నారు వీలైనంత త్వరగా ఆ రోడ్డుకు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ప్రజల కష్టాలు పూర్తిస్థాయిలో తీరుస్తారని అన్ని వర్గాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ నందనవనం రోడ్డు పూర్తిస్థాయిలో పెద్ద పెద్ద గుంతల మయంగా మారడంతో ఆ రోడ్డుమీద ట్రాఫిక్ సమస్య కూడా అంతలాగే ఉంది పై విషయంపై వెంటనే స్పందించి ప్రజల పక్షాన ప్రజల మనిషిగా ప్రజా నాయకుడిగా పేరుపొందిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి నందనవనం రోడ్డుకి పూర్తిస్థాయిలో మహర్దస తీసుకు వస్తారని అన్ని వర్గాల ప్రజలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు

# ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ కు గౌరవ డాక్టరేట్





భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గుర్రం మురళీమోహన్ గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా  2025 ఏప్రియల్ 14 న హైదరాబాదులో సమాజ సేవ చేస్తున్న వారికి, ప్రపంచ శాంతి కోసం పాటుపడేవారికి, మానవ హక్కుల కోసం పోరాడే వారికి మనం ఫౌండేషన్ (నీతి అయోగ్ ఆమోదం పొందిన సంస్థ) ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లటూరులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గుర్రం మురళీమోహన్ కు గౌరవ డాక్టరేట్ ను డాక్టర్ ఆఫ్ హ్యూమానిటీ అనే విభాగము లో నిన్న హైదరాబాదులో ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సిటీ కల్చర్ కళావేదికలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఉపాధ్యాయుడిగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో, కృష్ణా నది వరదల సమయంలో విద్యార్థిని విద్యార్థులకు చేసిన సేవలకు గుర్తింపుగా, సంఘ నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు చేసిన సేవలకు గుర్తింపుగా భారత్ సేవా రత్న జాతీయ అవార్డును 2025 ను ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ చైర్మన్ కె చక్రవర్తి, దైవాజ్ఞ శర్మ సరస్వతి, శ్రీరామ్ మూర్తి, త్రినాధ రావు, శ్రీపాద , సుబ్బరాజు, కె అర్చన, డాక్టర్ శివ లీల, తదితరులు పాల్గొన్నారు.

# కెల్విన్ క్లెయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు  కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ %ాు% అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్  అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది.  .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్   డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మళ్లీ షూటింగ్ కు సిద్ధమవుతున్న మహేష్



ఆర్ఆర్ఆర్ తర్వాత దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అంచనాలు తారా స్థాయిలో ఉండగా, ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించేలా రాజమౌళి దీన్ని తెరకెక్కిస్తున్నారు. కనీసం సినిమాను అనౌన్స్ కూడా చేయకుండానే ఎస్ఎస్ఎంబీ29ను మొదలుపెట్టి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆల్రెడీ రెండు షెడ్యూల్స్ ను కూడా పూర్తి చేశారు రాజమౌళి. రెండు షెడ్యూల్స్ షూటింగ్ అయిపోయాక షూటింగ్ కు కాస్త గ్యాప్ ఇచ్చింది చిత్ర యూనిట్. ఈ గ్యాప్ లో ప్రియాంక చోప్రా మళ్లీ యూఎస్ వెళ్లగా రాజమౌళి తన డాక్యుమెంటరీ ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లారు. ఇక హీరో మహేష్ బాబు తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కోసం రోమ్ కు వెళ్లారు. వెకేషన్ కు వెళ్తూ ఎయిర్‌పోర్టులో మహేష్ తన పాస్‌పోర్టును అక్కడున్న ఫోటోగ్రాఫర్లకు చూపించిన వీడియో నెటిజన్లను ఆకట్టుకోవడంతో పాటూ నెట్టింట వైరల్ కూడా అయింది. అయితే ఇప్పుడు మహేష్ తన వెకేషన్ ను ముగించేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన మహేష్ ఇప్పుడు మళ్లీ రాజమౌళి తో కలిసి సెట్స్ లో జాయిన్ అవడానికి రెడీగా ఉన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఎంబీ29కు సంబంధించిన నెక్ట్స్ షెడ్యూల్ మొదలయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ కథను అందించగా, ఫారెస్ట్ అడ్వెంచర్ గా ఎస్ఎస్ఎంబీ29 రూపొందుతుంది. ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఎస్ఎస్ఎంబీ29ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను అనౌన్స్ చేస్తూ రాజమౌళి ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ఫిల్మ్ నగర్ లో వార్తలు వినిపిస్తున్నాయి.


# బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా?



చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత పూజాహెగ్డే ఎలాంటి పరిస్థితుల్లోకి వెళ్లిందో తెలిసిందే. తెలుగు అవకాశాలు కాదని మరి హిందీకి వెళ్లడంతో అక్కడ సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. అవకాశాలు ఇచ్చినట్లే ఇచ్చి చేతిలో ఛాన్సులు లాక్కున్నట్లు కనిపించింది. వచ్చిన అవకాశాల్లో నటించిన అవి బాక్సాఫీస్ వద్ద నిరుత్సాన్నే మిగిల్చాయి. దీంతో చేతిలో కొత్త అవకాశాలు లేక..తెలుగు ఛాన్సులు రాక ఇబ్బంది పడింది. చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. కానీ దురదృష్టం వెంటాడుతుంటే చేసేదేముంటుంది? కమిట్ అయిన ప్రాజెక్ట్ అర్ధంతరంగా ఆగిపోవ డంతో మళ్లీ డైలమాలో పడాల్సిన పరిస్థితి కనిపించింది. సరిగ్గా ఇదే సమయంలో హిందీలో అయితే ఈ అవకాశం కూడా ఎంతవరకూ నిజమో అన్న సందేహం సైతం తనలో తనకి కలిగింది. ఉంటుందా? ఊడుతుందా? అన్నది సెట్స్ కి వెళ్లేవరకూ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపించన పరిస్థితి. తాజాగా తన సంతోషాన్నంతటిని సోషల్ మీడియా లో షేర్ చేసుకోవడంతో ఛాన్స్ నిజమే అని ఖరారైంది. సినిమా షూట్ లో పాల్గొన్నట్లు అమ్మడు రివీల్ చేసింది. రెండు రోజులుగా సెట్స్ కి వెళ్తున్న ట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాలో తానే హీరోయిన్ అని మరోసారి కన్ఫమ్ చేసుకుంది. వచ్చిన అవకా శాలు చేజారిపోతే ఎలా ఉంటుందో? అమ్మడికి ఇప్పుడు బాగానే అర్ధమైంది. షూటింగ్ లో జాయిన్ అయ్యాను? అన్న విషయాన్ని పూజాహెగ్డే కెరీర్ లో ఇంత వరకూ ఏ సినిమా విషయంలో చెప్పలేదు.

నివాస్ న్యూస్ సినిమా

# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది  'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.